TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 101 | బుధవారం 04-12-2024 | పేజీలు : 5 | వెల :4/-

## అమిత్ షా రాజీనామా చేయాలి: అరవింద్ కేజ్రీవాల్

2లో



## లక్ష కేసులు పెట్టినా ప్రజల పక్షాన నా పోరాటం ఆగదు - హరీశ్ రావు

2లో



## హైడ్రాకు భారీగా నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

2లో



# ఎట్టకేలకు అలక వీడిన ఏక్‌నాథ్ షిండే

- ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్
- సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంగా ఏక్‌నాథ్ షిండే... ఎల్లుండి మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు
- ఏక్‌నాథ్ షిండే డిప్యూటీ సీఎం అంటూ జాతీయ మీడియాలో వార్తలు
- డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ కూడా ప్రమాణం చేస్తారని కథనాలు

**మహారాష్ట్ర: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతికి భారీ మెజారిటీ రావడంతో ముఖ్యమంత్రి ఎవరనే విషయంలో తొమ్మిది రోజులుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. 132 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రి అవుతారని, శివసేనకు చెందిన ఏక్‌నాథ్ షిండే, ఎన్‌సిపికి చెందిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులు అవుతారని పార్టీవర్గాలు తెలిపాయి. ఫడ్నవీస్ పేరును ఖరారు చేస్తూ భారతీయ జనతా పార్టీ హైకమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే అందరూ ఊహిస్తున్న పేరే వస్తుందా, లేక ఆశ్చర్యంగా కొత్త పేరు తెరపైకి వస్తుందాశా%? అనేదీ హాట్ టాపిక్‌గా మారింది.**



ఎట్టకేలకు బీజేపీ నేత గిరీష్ మహాజన్ మధ్యవర్తిత్వంతో డిప్యూటీ సీఎం పదవికి మాజీ సీఎం ఏక్‌నాథ్ షిండే అంగీకరించారు. సమాచారం ప్రకారం, షిండేకు పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ శాఖ వంటి పెద్ద మంత్రిత్వ శాఖలు ఇవ్వవచ్చని తెలుస్తోంది. అజిత్ పవార్ ఆర్థిక శాఖను పొందే అవకాశం ఉంది. గిరీష్ మహాజన్‌తో షిండే గ్రూపు ఎంపీల సమావేశం తర్వాత మహాయుతి సంక్షోభానికి తెరపడింది. షిండే మంగళవారం మధ్యాహ్నం థానే నుంచి ముంబైలోని వర్షా బంగ్లాకు వెళతారని, వచ్చే మూడు రోజుల పాటు తాత్కాలిక ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. మంగళవారం మధ్యాహ్నానికి మహాయుతి నేతలు ఆజాద్ మైదాన్‌కు వెళ్లి డిసెంబర్ 5న ప్రమాణస్వీకారోత్సవం ఎక్కడ జరగాలో పరిశీలించనున్నారు.

అంతకుముందు సోమవారం, మహారాష్ట్ర లెజిస్లేటివ్ పార్టీ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీలను బీజేపీ హైకమాండ్ నియమించింది. మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వ ప్రమాణస్వీకారోత్సవం గురువారం సాయంత్రం 5 గంటలకు ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో జరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్‌కులే తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా , బీజేపీ అధ్యక్షుడు జె.పి. నడ్డాతో పాటు అధికార ఎన్డీయే కూటమికి చెందిన అగ్రనేతలు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులందరూ హాజరయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 16 నుంచి 24 వరకు జరిగే అవకాశం ఉంది.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాయుతి' కూటమి భారీ మెజారిటీ సాధించింది. మహాకూటమిలో

మిగతా 2లో



# రాజ్యసభలో నుంచి ఎస్పీ వాకౌట్..

- రాజ్యసభలో మామూలుగా కార్యకలాపాలు
- 42 వాయిదా నోటీసులు అందాయన్న చైర్మన్ ధన్‌ఖడ్
- దేనినీ అంగీకరించలేదన్న చైర్మన్
- జీరో అవర్‌లో ఎస్‌పి వాకౌట్

**న్యూఢిల్లీ :** రోజుల పాటు సభా కార్యకలాపాలు తుడిచిపెట్టుకుపోయిన తరువాత రాజ్యసభ మంగళవారం మామూలుగా పని చేసింది. ప్రజా ప్రాధాన్యం ఉన్న అంశాలను సభ్యులు ప్రస్తావించారు. సభ నిర్ణీత జీరో అవర్‌ను ముందు చేపట్టింది. ఆ తరువాత ప్రశ్నోత్తరాల సమయం సాగింది.
అదానీ గ్రూప్‌పై అవినీతి ఆరోపణలు, యుపి సంభాల్‌లో హింసాకాండ సహా పలు సమస్యలపై ప్రతిపక్ష సభ్యులు రభస సృష్టిస్తుండడంతో నవంబర్ 25న శీతాకాల సెషన్ ప్రారంభమైనప్పటి నుంచి రాజ్యసభ ఎటువంటి కార్యకలాపాన్నీ నిర్వహించలేకపోయింది. కాగా, మంగళవారం జీరో అవర్ (ఉదయం సెషన్)లో సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి) సభలో నుంచి వాకౌట్ చేసింది. టిఎంసి సభ్యులు కూడా కొద్ది సేపు వాకౌట్ చేశారు. 267 నిబంధన కింద తనకు 42 వాయిదా నోటీసులు అందాయని, రాజ్యాంగాన్ని ఆమోదించిన శతాబ్ది చివరి త్రైమాసికంలో ఇంత వరకు ఇవే అధికమని

మిగతా 2లో

## కాకినాడ పోర్టు అక్రమాలపై కేబినేట్‌లో వాడీ వేడి చర్చ



- కఠిన చర్యలు తీసుకోవాలన్న మంత్రులు
- కమిటీ నివేదిక కోసం వేచి చూద్దామన్న చంద్రబాబు
- 10 అంశాలపై కేబినేట్ చర్చ
- కొత్త క్రీడా పాలసీకి గ్రీన్ సిగ్నల్
- డిసెంబర్ 15న ఆత్మార్పణ దినం పాటించాలని నిర్ణయం

2

## ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

- ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతాం..
- సీఎం సభను విజయవంతం చేయాలి..
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంగా అద్భుత విజయాలు సాధించామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. పెద్దపల్లిలో స్థానిక ఎమ్మెల్యే విజయ రమణారావు, విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, రామగుండం మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి పెద్దపల్లిలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు.
పెద్దపల్లిలో రేపు జరిగే

మిగతా 2లో

## మల్లయ్య డెడ్ బాడీ భద్రపరచండి.. ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు..




2

## రువాండాలో 'బ్లీడింగ్ ఐ వైరస్'కు 15 మంది మృతి



2

## భారత-చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి : జై శంకర్



- ఇటీవలి కాలంలో రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యాయని వెల్లడి
- 2020లో చైనా చర్యల కారణంగా సంబంధాలు దెబ్బతిన్నాయన్న జైశంకర్
- ఉద్రిక్తతలు తగ్గించడం కోసం నిరంతరం చర్చలు జరిపినట్లు వెల్లడి

2

# లక్ష కేసులు పెట్టినా ప్రజల పక్షాన నా పోరాటం ఆగదు - హరీశ్ రావు

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. “నాపై ఎన్ని అక్రమ కేసులు పెట్టుకుంటావో పెట్టుకో.. తగ్గేదే లేదు.. నిన్ను ప్రజా కోర్టులో శిక్షించే వరకు ఆగేది లేదు” అని ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ పై ఫైరయ్యారు. మంగళవారం పంజాగుట్ట పోలీసులకు హరీశ్ రావుపై కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హరీశ్ రావు తన ఫోన్ ట్యాప్ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు హరీశ్ రావు కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. సీఎం రేవంత్ తనపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారంటూ మండిపడ్డారు.

“అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీమీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక.. నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడం. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్ లో తప్పుడు కేసు పెట్టించినవు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్ లో తప్పుడు కేసు పెట్టించినవు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్ లో మరో తప్పుడు కేసు పెట్టించినవు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపను. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగను” అంటూ దుయ్యబట్టారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ్వస్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు బిఆర్ ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు. నీకు చేతనైంది ఒక్కటే.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు బనాయించడమని విమర్శించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్విట్ చేశారు..

రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో , సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో , పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో తనపై కేసులు పెట్టారని వివరించారు..

నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## హైడ్రాకు భారీగా నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**- రూ.50 కోట్ల నిధులు విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన పురపాలక శాఖ**

**- కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలు కోసం నిధుల విడుదల**

**హైదరాబాద్ :** వాహనాలను కొనుగోలు చేసేందుకు హైడ్రాకు తెలంగాణ ప్రభుత్వం నిధులు ఇచ్చింది. ఈ మేరకు హైడ్రాకు రూ. 50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులను విడుదల చేస్తూ తెలంగాణ పురపాలక శాఖ ఈరోజు ఉత్తర్వులు జారీ చేసింది. కార్యాలయ నిర్వహణ, వాహనాల కొనుగోలుకు ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని మహేశ్వరం నియోజకవర్గంలో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పోరేషన్‌లోని అల్మాస్‌గూడ గ్రామంలో శ్రీవెంకటేశ్వర కాలనీలోని పార్క్ స్థలంలో ఏర్పాటు చేసిన రెడిమేడ్ కంటైనర్‌ను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా ఇన్స్‌పెక్టర్ తిరుమలేశ్ ఆధ్వర్యంలో జేసీబీతో తొలగించారు.

## ఏడాది పాలనలో అద్భుత విజయాలు సాధించాం.. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. యువశక్తి విజయోత్సవ సభకు పెద్ద సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణంపై సీఎం స్పష్టమైన ప్రకటన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ బైపాస్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, జిల్లా కేంద్రంలో మహిళా శక్తి ప్రాంగణం, జిల్లా గ్రంథాలయ భవన నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేస్తారని తెలిపారు. పెద్దపల్లి ఆర్టీసీ బస్ డిపోతోపాటు ఆర్అండ్‌బీ, పీఆర్, రోడ్లు, వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని వివరించారు

## మల్లయ్య డెడ్ బాడీ భద్రపరచండి.. ములుగు ఎన్‌కౌంటర్‌పై హైకోర్టు..

**ములుగు :** ములుగు ఎన్‌కౌంటర్ కేసుపై హైకోర్టులో మంగళవారం విచారణ చేపట్టింది. మృతదేహాలను పోస్ట్ మార్టం ప్రక్రియ సరిగ్గా చేయలేదని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనికి ప్రభుత్వ తరుపు న్యాయవాది సమాధానమిస్తూ.. 8 మంది వైద్య నిపుణులతో పంచనామా పూర్తి చేశామని కోర్టుకు తెలిపారు. అనంతరం, ఎన్‌కౌంటర్ పరిణామాలతో పాటు తదుపరి చర్యలు, పోస్ట్ మార్టం రిపోర్ట్‌ను అందజేయాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. మృతి చెందిన మల్లయ్య మృతదేహం తప్ప మిగిలిన మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించాలని కోర్టు చెప్పింది. అయితే.. మృత దేహాలు భద్రపరచడం ద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని ప్రభుత్వ తరుపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీంతో తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు కోర్టు వెల్లడించింది.

## భారత-చైనా సంబంధాలు మెరుగుపడ్డాయి: జై శంకర్

**న్యూఢిల్లీ:** భారత్-చైనా సంబంధాలు కాస్త మెరుగుపడ్డాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ లోక్ సభలో వివరించారు. 2020లో చైనా కారణంగా సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తలు పెరిగాయన్నారు. మన బలగాలు చైనాను ధీటుగా కట్టడి చేశాయన్నారు. అయితే నిరంతర దౌత్య చర్చల ఫలితంగా రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగపడ్డాయన్నారు. సరిహద్దులో శాంతి, స్థిరత్వం లేకుండా రెండు దేశాల సంబంధాలు సాధారణంగా ఉండలేవని మన ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు. భారత్-చైనా మధ్య సంబంధాలపై కేంద్రమంత్రి జైశంకర్ కీలక ప్రకటన చేశారు.

రెండు దేశాల మధ్య ఇటీవలి కాలంలో సంబంధాలు కొంత మెరుగయ్యాయన్నారు. ఈ మేరకు లోక్ సభలో ఆయన చైనాతో సంబంధాలపై వివరణ ఇచ్చారు. 2020లో సరిహద్దు ప్రాంతాల్లో చైనా దుందుడుకు చర్యల కారణంగా దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు కరోనా వంటి క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ మన సైన్యం చైనాను కట్టడి చేసిందన్నారు. నిరంతర దౌత్య చర్యల ఫలితంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో ఇటీవల కొంత మెరుగుదల కనిపించిందని తెలిపారు. 2020లో ఏప్రిల్-మే కాలంలో తూర్పు లధఖ్ లోని పలు ప్రాంతాల్లో చైనా భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం ఘర్షణకు దారి తీసిందని లోక్ సభలో తెలిపారు. ఓ వైపు మన బలగాలతో చైనాకు దీటుగా స్పందిస్తూనే... మరోవైపు ఉద్రిక్తతలను తగ్గించడం కోసం డ్రాగన్ కంట్రీతో చర్చలు జరిపినట్లు తెలిపారు. సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం లేకుండా రెండు దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రాలేవని మన ప్రభుత్వం చైనాకు స్పష్టం చేసిందన్నారు. ఈ విషయంలో మనకు స్పష్టమైన వైఖరి ఉందన్నారు. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్య పరిష్కారం కోసం చైనాతో చర్చలు జరిపేందుకు భారత్ కట్టుబడి ఉందన్నారు.

## కాకినాడ పోర్టు అక్రమాలపై కేబినేట్‌లో వాడీ వేడి చర్చ

**అమరావతి :** అమరావతి -కాకినాడలో ఎగుమతులు, దిగుమతులు నిబంధలకు అనుగుణంగా జరగాలని ఎపి మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది.. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అధ్యక్షతన జరిగిన కేబినేట్ భేటీలో మొత్తం 10 అంశాలపై చర్చించారు. ముఖ్యంగా కాకినాడ పోర్ట్ లో రేషన్ ఎగుమతులపైనే గంటన్నర పాటు చర్చ జరిగింది.. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇటీవల కాకినాడలో పర్యటించి సేకరించిన వివరాలపై కూడా మంత్రులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.. పేదలకు అందాల్సిన బియ్యం అక్రమం మార్గంలో మరీ ముఖ్యంగా కాకినాడ పోర్ట్ నుంచి తరలిపోవడం పట్ల పలువురు మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ఎగుమతులు, దిగుమతులు సజావుగా సాగేందుకు తీసుకోవలసిన చర్యల గురించి చంద్రబాబు మంత్రుల అభిప్రాయాలను సేకరించారు.. పోర్టు అక్రమాలపై ఇప్పటికే వేసిన అయిదుగురు కమిటీ సభ్యుల నివేదిక వచ్చిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుందామని కేబినేట్ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం.

**కొత్త క్రీడా పాలసీకి గ్రీన్ సిగ్నల్...**

ఐటీ అండ్ గ్లోబల్ కేపాసిటీ సెంటర్స్ పాలసీ 4.0 అంటే ఆర్‌టీజీని పునర్వ్యవస్థీకరించే అంశంపై వెర్షన్ 4.0 అమలుపై మంత్రి వర్గంలో చర్చించి ఆమోద ముద్ర వేశారు.


అలాగే ఏపీ టెక్స్‌టైల్స్ అండ్ గార్మెంట్స్ పాలసీ, ఏపీ మారిటైమ్ పాలసీ 4.0, ఏపీ టూరిజం పాలసీ, స్పోర్ట్స్ పాలసీలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికే ఒలంపిక్స్, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన వారికి ఇచ్చే ప్రోత్సకాలను పెంచుతూ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది కేబినెట్. ఇక నూతన క్రీడా విధానానికి ఆమోద ముద్ర లభించింది.

**15న ఆత్మార్పణ దినం...**

అలాగే పొట్టి శ్రీరాములు వర్ధంతి డిసెంబర్ 15 ను ఆత్మార్పణ దినంగా రాష్ట్ర ఉత్సవంగా జరిపేందుకు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద, హెూమియోపతి మెడికల్ ప్రాక్టిషనర్స్ రిజిస్ట్రేషన్ ఆక్ట్‌లో సవరణల బిల్లుకు కేబినెట్ ఓకే చెప్పింది. దీంతో పాటు 41 వ సీఆర్‌డీఏ అథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కూడా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ఈ నెల 15 నుంచి అమరావతిలో పనులు ప్రారంభించాలని కూడా నిర్ణయించింది.

## బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

**కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!**



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

**గుండె జబ్బులు రావు..** బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

**బరువు తగ్గవచ్చు..** బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

**జీర్ణ వ్యవస్థ పనితీరుకు..** బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది. మలబద్ధకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## చైనా కంపెనీలకు భారత్ షాక్.. పవర్ బ్యాంక్ కంపెనీలపై నిషేధం..!



**చైనా :** గత కొద్ది సంవత్సరాలుగా చైనా కంపెనీలపై భారత్ కొరఢా ఝుళిపిస్తున్నది. 2020లో మొదలైన చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా భారత్ నాణ్యత లేని పవర్ బ్యాంకులు విక్రయిస్తున్న రెండు చైనా కంపెనీలపై చర్యలు చేపట్టింది. లిథియం బ్యాటరీలను దిగుమతి చేసుకుంటున్న రెండు ప్రధాన కంపెనీలపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టగా.. మూడో కంపెనీపై విచారణ జరుపుతున్నది. చైనా నుంచి దిగుమతి అవుతున్న నాసిరకం పవర్ బ్యాంక్‌ల అమ్మకాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలక చర్యలు చేపట్టింది. చైనా నుంచి దిగుమతి చేసుకున్న అనేక పవర్ బ్యాంకులు.. కంపెనీ క్లెయిమ్ చేసిన సామర్థ్యంలో కేవలం 50-60శాతంతో మాత్రమే పని చేస్తున్నాయి. భారతీయ కంపెనీలు ఈ తక్కువ నాణ్యత బ్యాటరీలను చౌక ధరలకు కొనుగోలు చేసి.. మార్కెట్లు ఉత్పత్తులను చౌకగా విక్రయిస్తున్నాయి. ఈ చర్య మార్కెట్‌లో ఆరోగ్యకరమైన పోటీని ప్రభావితం చేయడంతో పాటు భద్రత, పనితీరు విషయంలో కస్టమర్స్‌ని తప్పుదారి పట్టిస్తున్నది. ఈ నెల ప్రారంభంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) భారతదేశంలో ఉపయోగించే 50శాతం కంటే ఎక్కువ లిథియం బ్యాటరీలను సరఫరా చేసిన రెండు చైనీస్ బ్యాటరీ సరఫరాదారుల రిజిస్ట్రేషన్‌లను చేసింది. గ్వాంగ్‌డాంగ్ క్వాసన్ న్యూ ఎనర్జీ టెక్నాలజీ, గన్‌జౌ నావెల్ బ్యాటరీ టెక్నాలజీ లైసెన్స్‌లను రద్దు చేయగా.. గన్‌జౌ టావోయువాన్ న్యూ ఎనర్జీ విచారణ జరుపుతున్నది. అధికార వర్గాలు నిర్వహించిన టెస్టుల్లో చాలా పవర్ బ్యాంక్‌లు కంపెనీలు ప్రకటించిన సామర్థ్యానికి అనుగుణంగా లేవని గుర్తించారు. ఉదాహారణకు 10వేల ఎంఏహెచ్ బ్యాటరీ అని విక్రయిస్తే.. దాని సామర్థ్యం 4-5వేల ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉన్నట్లు గుర్తించారు. ఆయా కంపెనీలు బీఐఎస్ ఆమోదం కోసం పరిమిత సంఖ్యలో నిబంధనల మేరకు పవర్ బ్యాంకులను తయారు చేసి పంపాయి. ఆ తర్వాత కంపెనీలు తక్కువ సామర్థ్యం ఉన్న బ్యాటరీలను భారతీయ బ్రాండ్‌లకు విక్రయిస్తున్నాయి. ఈ నాసిరకం బ్యాటరీలు ధరలో 25శాతం వరకు తగ్గగా.. వినియోగదారులు నాసిరకం ఉత్పత్తులు కొనుగోలు చేయాల్సి వచ్చింది.

## ఎట్టకేలకు అలక వీడిన ఏక్‌నాథ్ షిండే

భాగమైన బీజేపీ 132 సీట్లు, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 57 సీట్లు, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సీపీ) 41 సీట్లు గెలుచుకున్నాయి. దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా, ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా మహాయుతి కూటమి ఎల్లుండి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. సీఎం పదవి, మంత్రివర్గం ఏర్పాటుపై మహాయుతి కూటమిలో పది రోజులుగా చర్చలు సాగుతున్నాయి. ఫలితాలు వచ్చి పది రోజులు దాటింది. అయితే వివిధ కారణాలతో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేకపోయింది. మహాయుతి కూటమిలో చర్చలు కొలిక్కి వచ్చాయని, బీజేపీ సీనియర్ నేత ఫడ్నవీస్ ఎల్లుండి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఇంగ్లీష్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నట్టు కథనాలు వచ్చాయి. డిసెంబర్ 5న మహారాష్ట్ర కొత్త సీఎం ప్రమాణస్వీకారం చేస్తారని, ఇద్దరు ఉపముఖ్యమంత్రులు ఉంటారని ఆంగ్ల మీడియా కథనాల సారాంశం. ఏక్‌నాథ్ షిండేతో పాటు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది. బుధవారం నాడు బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై కొత్త సీఎంను ఎన్నుకోనున్నారు. ఇదిలా ఉండగా, ఏక్‌నాథ్ షిండే కొన్నిరోజులుగా జ్వరం, గొంతునొప్పితో బాధపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం నాడు ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లారు. షిండే థానేలోని ఓ ఆసుపత్రిలో చెకప్ చేయించుకున్నారు.

## రాజ్యసభలో నుంచి ఎస్పీ వాకౌట్..

చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ అంతకుముందు చెప్పారు. తాను నోటీసుల్లో దేనినీ అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఎంపి ఒకరు 267 నిబంధన కింద ఒకటికి మించి నోటీసులు ఇచ్చారని, ఆ సభ్యునికి వాటి ప్రస్తావనకు అవకాశం ఇవ్వడం ఏమాత్రం సాధ్యం కాదని ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. 267 కింద నోటీస్‌ను పరిశీలించే ముందే బహిరంగపరచడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అది ‘నిబంధనలను బేఖాతరు చేయడమే’ అని, అది మరీ తీవ్రమైన విషయమని చైర్మన్ అభివర్ణించారు. వివిధ పార్టీల నేతల దృష్టికి దీనిని తీసుకువెళ్లనున్నట్లు ఆయన చెప్పారు. అత్యున్నత నైతిక ప్రమాణాలు పాటించవలసిందిగా సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ తరువాత సభ జీరో అవర్ ప్రస్తావనలతో సాగింది. చైర్మన్ ముందస్తు అనుమతితో ఆ సమయంలో అంశాలను సభ్యులు ప్రస్తావించారు. తమిళనాడులో ఫెంగల్ తుపాను సృష్టించిన సమస్యలను ఎం మొహమద్ అబ్దుల్లా (డిఎంకె), వైకో (ఎండిఎంకె) సభ దృష్టికి తీసుకువచ్చారు. ఒడిశా పూరిలో ప్రతిపాదిత అంతర్జాతీయ విమానాశ్రయాన్ని పూర్తి చేసి, పని చేయించాలని సుభాశీశ్ ఖుంతియా (బిజెడి) కోరారు. రామ గోపాల్ యాదవ్ (ఎస్‌పి) సంభాల్‌లో ఇటీవలి హింసాకాండ అంశాన్ని లేవదీశారు. కాంగ్రెస్ ఎంపి ప్రమోద్ తివారి కూడా ఆ అంశంపై మాట్లాడారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి : అరవింద్ కేజ్రీవాల్


**న్యూఢిల్లీ:** దేశ రాజధానిలో అస్తవ్యస్తమైన శాంతిభద్రతలను పరిరక్షించడం చేతకాకపోతే కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ డిమాండ్ చేశారు. అంతటా గందరగోళంగా ఉంది, పెరుగుతున్న నేరాల కారణంగా ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు రావడానికి భయపడుతున్నారు. పితంపుర స్లమ్ క్లస్టర్‌లో తన ఇంటి వెలుపల కత్తితో పొడిచి చంపబడిన యువకుడి బంధువులను కలిసిన తర్వాత కేజ్రీవాల్ ఈ ఆరోపణలు చేశారు. “ఇద్దరు యువకులపై ఏడెనిమిది మంది స్థానిక యువకులు దాడిచేశారు. మనీశ్ అనే యువకుడిని అనేకమార్లు పొడిచి చంపారు. అతడిని సకాలంలో ఆసుపత్రికి చేర్చకపోవడం వల్ల చనిపోయాడు. హిమాంశు అనే మరో యువకుడిని రక్షించగలిగారు. అయితే సాక్షి వాంగ్మూలాన్ని పోలీసులు రికార్డు చేయలేదు” అని కేజ్రీవాల్ తెలిపారు. “ఒకవేళ అమిత్ షా ఢిల్లీలో శాంతిభద్రతల పరిస్థితిని పరిరక్షించలేకపోతే, కేవలం దేశంలో రాజకీయ పర్యటనలకే పరిమితమైతే ఆయన రాజీనామా చేయాలి” అని మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అన్నారు.

పోలీసులు బాధితులనే బెదిరిస్తున్నారే తప్ప చర్యలు చేపట్టడం లేదని అన్నారు. దీనిపై ఢిల్లీ పోలీసుల ప్రతిస్పందన కరువయింది. కారణం కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ అదుపు వారిపై ఉందని కేజ్రీవాల్ ఆరోపించారు. మాదక ద్రవ్యాల దుర్వినియోగం, గొలుసు దొంగతనాలు, ఇతర నేరాలు ఢిల్లీలో పెరిగిపోతున్నాయని, తనకు అనేక ఫోన్ కాల్స్ వస్తున్నాయని, తమ ప్రాంతానికి వచ్చిపొమ్మని కోరుతున్నారని తెలిపారు. తాను ప్రజల సమస్యలను లేవనెత్తుతానని అన్నారు. ఇదిలావుండగా కేజ్రీవాల్ ఢిల్లీలో పాలిస్తున్న ఆప్ ప్రభుత్వ అవినీతి నుంచి దృష్టి మళ్లించడానికే ఇలా శాంతిభద్రతల అంశాన్ని లేవనెత్తుతున్నారని బిజెపి ఆరోపించింది.

## రువాండాలో ‘బ్లీడింగ్ ఐ వైరస్’కు 15 మంది మృతి

‘బ్లీడింగ్ ఐ డిసీజ్’ లేదా ‘బ్లీడింగ్ ఐ వైరస్’ అని పిలువబడే ‘మార్బర్గ్ వైరస్ డిసీజ్’ (ఎంవిడి) అనే ప్రాణాంతక వైరస్ ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులకు ఆందోళన కలిగిస్తోంది. రువాండాలో ఇటీవల వ్యాప్తి చెందిన ఈ వైరస్ 66 మందికి సోకింది, నవంబర్ 29 నాటికి 15 మంది దీని ద్వారా ప్రాణాలు కోల్పోయారు. అక్టోబర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ రువాండాకు ప్రయాణించొద్దని చేసిన హెచ్చరిక ద్వారా వ్యాధి యొక్క తీవ్రత ఎంతటిదో నిర్ధారించవచ్చు. ‘బ్లీడింగ్ ఐ వైరస్’ బాధితుల రక్తనాళాలపై దాడి చేసి ముక్కు, చిగుళ్లు, యోని, నోరు, చెవులు లేదా కళ్లతో సహా వివిధ రంధ్రాల నుంచి రక్తస్రావం అయ్యేలా చేయడం వల్ల ఈ వైరస్‌కు ఈ పేరు వచ్చింది. ఎంవిడి, ఎబోలా ఫిలోవైరస్ అని పిలువబడే సూక్ష్మజీవులు ఒకే కుటుంబానికి చెందినవి. వ్యాధి సోకిన వ్యక్తుల్లో 21 రోజుల వరకు ఎలాంటి లక్షణాలు కనిపించవు. అయితే వ్యాధి లక్షణాలు సాధారణంగా ఐదు నుంచి తొమ్మిది రోజుల్లో కనిపిస్తాయి. రక్తనాళాలను దెబ్బతీస్తాయి. అంగాలు దెబ్బ తినడం వల్ల వ్యక్తి మరణిస్తాడు. ఈ వ్యాధి పండ్ల గబ్బిలాల(ఫ్రూట్ బ్యాట్స్) ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధి సోకిన వ్యక్తికి హై ఫీవర్, వివిధ అంగాల నుంచి రక్తస్రావం కావడమే కాక అయోమయానికి గురికావడం, రెచ్చిపోయి దాడిచేయడం వంటివి చేస్తుంటాడు. సాధారణంగా ఎంవిడి పండ్ల గబ్బిలాల ద్వారా వ్యాపిస్తుంటుంది. ఎంవిడి సోకిన వ్యక్తుల్లో 88 శాతం మంది చనిపోతారు. అయితే ఇప్పుడు రువాండలో మరణాల రేటు 23 శాతం మాత్రమే ఉంది. దేశంలో ఈ వైరస్ ను అంత మొందించినట్లు రువాండ అధికారులు నవంబర్ నెల మధ్యన ప్రకటించారు.

## హరీశ్‌రావుపై కేసు అప్రజాస్వామికం.. ఖండించిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుపై కేసులును పెట్టడాన్ని జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఖండించారు. బీఆర్ఎస్ నేతపై కేసు పెట్టడం అప్రజాస్వామికమన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ఏడాదికాలం పూర్తి అయినా క్రమంలో తెలంగాణ ప్రజలకు ఏం చేయలేకపోయాడని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న హరీశ్‌రావుపై కావాలనే కేసు నమోదు చేశారన్నారు. ఇలాంటి కక్షపూరిత చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. కాంగ్రెస్ పరిపాలనలో అకృత్యాలు నిత్య కృత్యమయ్యాయని, రేవంత్ సర్కారు కేసులకు, బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలెవరూ భయపడరన్నారు. పది, పదిహేనేళ్లు ప్రజాక్షేత్రంలో ఉంటూ పోరాడిన చరిత్ర బీఆర్ఎస్‌దని.. ప్రజలకు న్యాయం జరిగే వరకూ పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను బట్టబయలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. హరీశ్‌రావు కాలిగోటికి సరిపోని వ్యక్తి.. సిద్దిపేటకు చెందిన చోటామోటా కాంగ్రెస్ నాయకుడితో ప్రభుత్వం అక్రమ కేసు పెట్టించిందన్నారు. కేసులు, పోరాటాలు బీఆర్ఎస్ నాయకులకు కొత్తకాదని, ఇలాంటి కక్షపూరిత చర్యలు మానుకోవాలని పల్లా రాజేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.

మన వెలుగు
MANA VELUGU TELUGU DAILY
బుధవారం 04 డిసెంబర్ 2024

### నియోజకవర్గానికి మూడు 108 అంబులెన్స్ వాహనాలు

### కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 03 :**ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 213 నూతన అంబులెన్స్ సర్వీసులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా ముధోల్ నియోజకవర్గం లోని తానూరు-బాసర్-కుబీర్ మండల కేంద్రాలకు నూతన 108 అంబులెన్స్ వాహనాలు మంజూరు చేయడం జరిగింది. 108 అంబులెన్స్ వాహనాలను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి-వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ- జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకి మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి ముధోల్ నియోజకవర్గం ప్రజల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అంబులెన్స్ మంజూరుతో ప్రజలకు ఎంతో సౌకర్యవంతం గా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కృత్యాధార బోధనతో

## విద్యా సామార్థ్యాల పెంపుదల



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 03 :**కృత్యాధార బోధనతోనే విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపుదలకు అవకాశం ఉంటుందని అదిలాబాద్ విభాగ్ సహా కార్యదర్శి సరుకొండ దామోదర్ అన్నారు. మండల కేంద్రమైన ముధోల్లోని ఎల్వత్ - ధర్మాబాద్ రోడ్లో గల శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల పోషకుల సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావే శానికి 80 మంది పోషకులకు గాను 50 మంది పోషకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థులు పోషకుల ముందు అనేక కృత్యాలను ప్రత్యక్షంగా చేసి చూయించా రు. ఈ సందర్భంగా పోషకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వారి అభిప్రాయాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇంచార్జ్ దేవెందర్ చారి, ఆచార్యులు పాల్గొని పోషకులకు అవగాహన కల్పించారు.

### వంతెన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**పంచాయతీరాజ్ శాఖ ద్వారా 54 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న దార్ కుభీర్ గ్రామ వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా దార్ కుబీర్ వాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ దృష్టికి తేవడంతో మంజూరు చేసిన మంత్రులకు కృతజ్ఞతలు చెప్పారు.ధార్ కుబీర్ గ్రామ అభివృద్ధికి పాటుపడతాన న్నారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


### దివ్యాంగులు ఆత్మసైతర్యంతో ముందుకు సాగాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్ ప్రతినిధి (మనవెలుగు) డిసెంబర్ 03 :** దివ్యాంగులకు ఆత్మ సైతరంతో ముందుకు సాగాలని, విద్య, క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం అభిలాష అభినయవ్ అన్నారు మంగళవారం నిర్మల్ పట్టణంలో మహిళ, శిశు దివ్యంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం లో పాల్గొన్నారు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించిందని తెలిపారు

### ప్రొసిడింగ్ కాపీ అందజేత



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**బైంసా పట్టణ కేంద్రంలోని గడ్డన్న కాక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బైంసా మండలంలోని కుంభి గ్రామంలో సుమారు 4 లక్షల రూపాయలు, కోతులుగాం గ్రామంలో 7 లక్షలు, తిమ్మాపూర్ గ్రామంలో 3 లక్షలు, వానలుపాడు గ్రామంలో 5 లక్షలు పి ఆర్ రోడ్డు పనుల ప్రొసీడింగ్ కాపీలను అందజేయడం జరిగింది. నిదుర మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సీతక్క , ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి విఠల్ రెడ్డి . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్ రెడ్డి,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాంకుమార్,గణేష్, గజానాన్ ముత్యం రెడ్డి, సాహెబ్ రావు,ప్రసాద్,మాజీ ,రాహుల్,రవి,గోపిరమేశ్వర్ మరియు గ్రామస్తులు కార్యకర్తలు ఉన్నారు.

# ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పై నిర్లక్ష్యం తగదు

### ప్రభుత్వానికి మద్యం మీద ఉన్న సోయి వైద్యం మీద లేదు

### అడ్వకేట్ జగన్ మోహన్

**ముధోల్ ( మన వెలుగు ) డిసెంబర్ 03 :**ముధోల్ మండల కేంద్రంలో 30 పడకల భవన నిర్మాణ పనులు ఆగిన స్థలమునకు సందర్శించి నిర్మాణ పనులు ఆగిపోవుటకు కారణాలు తెలుసుకున్నారు,ఈ సందర్భం గా జగన్ మోహన్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రి ఆగిన నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ నిర్మల్ జిల్లా ఇంచార్జీ అడ్వకేట్ జగన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రస్తుతానికి శిథిలావస్థకు చేరుకున్నదని దీనిని కూల్చివేయాలని అధికారులకు తెలియజేసి నప్పటికీ ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలోనే నిర్వహించడం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అందులోనే వైద్యులు సేవలు కొన సాగడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేవారు నిరుపే దలు ప్రాణాంతక వ్యాధులను కానీ,విష జ్వరాలను గాని నయం చేసుకొనుటకు, విషసర్పాలు,మూగ జీవుల కాటుకు గురి అయితే వ్యాదులు నయం చేసుకునుటకు వచ్చేది ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని అలాంటిది ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులు ఆపడం ప్రభుత్వానికి తగదని, ప్రజలను ప్రభుత్వానికి ఆసుపత్రిలపై నిర్లక్ష్యం తగదని, ప్రత్యేక నిదులు కేటాయించాలని,నిఘా పెంచాలని, ఆసుపత్రిలో సిబ్బంది కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శించిన వారిలో బీఎస్పీ నియేజక వర్గం ఇంచార్జ్ అనిల్




పవార్, నిర్మల్ జిల్లా మహిళా కన్వీనర్ ఎస్.కె లక్ష్మీ యాదవ్. నియేజక వర్గం అధ్యక్షులు సునీల్,ముదోల్ మండల అధ్యక్షులు గడ్పాలే శ్రీధర్, నాయకులు శివ, మహిల నాయకులు, జ్యోతి,సావిత్రి,రాజేష్ లు పాల్గొన్నారు.

# కుమ్మరి పల్లిలో దారుణ హత్య

## అన్నను చంపిన తమ్ముడు

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**వెల్గటూర్ మండలం కుమ్మరి పల్లి గ్రామంలో సోమవారం రాత్రి దారుణ హత్య జరిగింది.గత కొద్దిరోజులుగా కుటుంబ కలహాలు ఆస్తి తగాదాల నేపథ్యంలో అన్నదమ్ముల మధ్య చోటు చేసుకుంటున్న గొడవలకు పరాకాష్టగా విచక్షణ మరిసి ఆస్తి కోసం రక్తం పంచుకొని పుట్టిన అన్న బొమ్మల సుమన్ (36)ను తమ్ముడు దినేష్ సోమవారం రాత్రి దారుణంగా హత్య చేశాడు. కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన సుమన్ దినేష్ ఇద్దరు రక్తం పంచుకొని పుట్టిన అన్నదమ్ములు ఇద్దరికీ కుటుంబ కలహాలు ఆస్తి తగదాల నేపథ్యంలో తరచుగా గొడవలు జరుగుతున్నాయి కొన్ని రోజుల క్రితం ఇదే విషయంలో తమ్ముడు దినేష్ పై అన్న దాడి చేయగా తృటిలో తప్పించుకున్నట్టు సమాచారం.సుమన్ భార్య సుమన్ ని వదిలెయ్యటం తో సుమన్ కొన్ని రోజులుగా తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నాడు. రాత్రి ఇంటిలో కూర మంచిగా లేదని కోడి గుడ్లు తెచ్చు కోవడానికి అతను దుకాణం వద్దకు వెళ్లాడు దుకాణం అప్పటికే మూసివేసి ఉంది. తనపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించాడని అన్నపై అప్పటికే మనసులో పగ ప్రతి కారం పెంచుకున్న తమ్ముడు దినేష్ ఇదే అదునుగా భావించి సుమన్ ని రహస్యంగా వెంబడించాడు.దుకాణం ముందరే ఎటాక్ చేసి పదునైన ఆయుధంతో దారుణంగా పొడిచి చంపాడు కోడిగుడ్ల కోసం వెళ్లిన కొడుకు ఎంతసేపటికి ఇంటికి రాకపోవడంతో అతని తల్లి వెతుక్కుంటూ దుకాణం వరకు వెళ్లేసరికి అతడు రోడ్డుపై శవముగా రక్తపు మడుగులో దుకాణం ముందు పడి ఉన్నాడు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా సిఐ రామ్ నరసింహారెడ్డి ఎస్సై ఉమా సాగర్ సంఘటన స్థలానికి చేరుకొని జరిగిన సంఘటన గురించి తెలుసుకొని అనుమానితులైన మృతుని తమ్ముడు దినేష్ తో పాటు గ్రామానికి చెందిన మరొకరిని అదుపులోకి



తీసుకొని విచారిస్తున్నారు.జిల్లా కేంద్రం నుండి డాగ్ స్క్వాడ్ క్లూస్ టీమ్ ని రప్పించి వివరాలు సేకరించగా డాగ్ సంఘటన స్థలం నుంచి సరాసరి మృతుడి తమ్ముడు ఇంటిలోకి వెళ్లి అతడు ధరించిన ఒక్క షర్ట్ ను బయటకు తీసుకువచ్చి పోలీసులకు అప్పగించింది దానిపై రక్తం మరకలు ఉన్నట్టుగా గుర్తించి పోలీసులు షార్ట్ ని స్వాధీనం చేసుకున్నారు.ఈ అహత్యను తమ్ముడు ఒక్కడే చేశాడా అతనికి సహకరించార లేదా ఇంకెవరైనా ఈ హత్యకు పాల్పడ్డారా అనే విషయం పోలీసుల విచారణలో తేలనుంది.

# ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా

### ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చుదాం

### అవినీతిని తరిమేద్దాం దేశాభ్యుదయానికి పునాదులు వేద్దాం

### డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవాలు

### ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064

ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 03 :ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ అవినీతి నిరోధక శాఖకు సహకరించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలకు పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో అవినీతి నిరోధక వారోత్సవాల కరపత్రము, పోస్టర్, టోల్ ఫ్రీ నెంబర్ ను ఏసీబీ సి ఐ తో కలసి కలెక్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అవినీతిని తరిమేసి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ములుగు జిల్లాను అవినీతి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు ఏసీబీ అధికారులకు సహకరించాలని పిలుపునిచ్చారు. జిల్లా లో డిసెంబర్ 3 నుండి 9 వరకు అవినీతి నిరోధక వారోత్సవా లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఇవ్వవద్దని, లంచం ఇవ్వాలని అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కు లేదా వరంగల్ రేంజ్ ఏసీబీ ఫోన్ నెంబర్




9154388912 కు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, వరంగల్ రేంజ్ ఏసీబీ సి ఐ రాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములలో ఉన్న బహుళ నిర్మాణాలను కూల్చి చెయ్యాలి




**ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్**

**ములుగు ప్రతినిధి ( మన వెలుగు) డిసెంబర్ 03 :**వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ 5వ షెడ్యూల్డ్ భూభాగంలో 1/59,1/70, పేసా చట్టాలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంలో అధికారులు పూర్తిగా విఫ్లమయ్యారని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సంవత్సరం తర్వాత గిరిజనేతరులు వలసలు వచ్చి వ్యాపారాలు చేస్తూ ఏజెన్సీ ప్రాంతంలో విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బహుళ అంతస్థుల భవనాలు ప్రభుత్వం లో నిర్మిస్తున్నారు.ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా క్రయావిక్రయాలు చేస్తూ ఆదివాసి చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అధికారులు చట్టాలను మర్చిపోయినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1/59,1/70, పేసా చట్టాలకు విరుద్ధంగా షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసి తెగల అన్యాక్రాంతమును అడ్డుకునే అధికారం ఉంటుంది 1/70(డి)ప్రకారం అక్రమ వ్యాపార దుకాణాలు మరియు బహుళ నిర్మాణ కట్టడాలను నిరోధించే అధికారం ఉన్నప్పటికీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని వాపోయారు. వెంకటాపురం(జెడ్) సర్వే నెం:68,69 ప్రభుత్వ భూములలో అక్రమంగా 1970సం,తర్వాత వలసలు వచ్చి వ్యాపారాలు చేస్తూ నూతనంగా నిర్మించిన గిరిజనేతరులపై ఎల్టీఆర్ కేసులు నమోదు చేయాలని మరియు ఇంటి పన్నులను రద్దు చేయాలని వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, కుర్సం ముత్తయ్య, మీడియం పెద్ద ముత్తయ్య, కుంజ సంతోష్, మడకం ప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీం కాలనీ ఆదివాసీల భూములను అసైన్మెంట్ చేయాలి




## జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి దొర

**ములుగు ప్రతినిధి( మన వెలుగు) డిసెంబర్ 03 :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని మంగళవారం కొమరం భీం కాలనీ ఆదివాసులతో సమావేశం తాటి లక్ష్మయ్య అధ్యక్షతన అత్యవసర సమావేశంఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జి ఎస్ పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని మాట్లాడుతూ కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలు గత 30 సంవత్సరాల నుండి సాగు చేసుకుంటున్నా ప్రభుత్వ భూమిని తక్షణమే అసైన్మెంట్ చేసి పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు కొమరం భీం కాలనీ ఆదివాసీలు ప్రభుత్వ భూమిని సాగుచేసుకుంటున్న ఇంతవరకు పట్టాలు రాకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే గ్రామానికి చెందిన కొంతమంది గిరిజనేతరులు ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకొని రెవెన్యూ అధికారులకు మూడు పూలు చెల్లించి అక్రమ పట్టాలు అడ్డదారిలో తీసుకుంటుంటే మాత్రం అది తప్పు కాదా? ఆదివాసీలు ప్రభుత్వ భూమిపై సాగులో ఉంటే తప్పు అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆదివాసీలకు 5వ షెడ్యూల్ ప్రకారంగా ప్రభుత్వ భూములపై ఆదివాసీలకే హక్కు ఉంటుందని ఐక్యరాజ్య సమితి చెబుతున్నప్పటికీ అధికారి యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కొమురం భీమ్ కాలనీ ఆదివాసీలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నారని ఇంతవరకు రెవెన్యూ అధికారులు ఎందుకు సర్వే చేయలేదని ఆయన మండిపడ్డారు కొమరం భీం కాలనీ ఆదివాసీల భూములను అసైన్మెంట్ చేసి పట్టాలు మంజూరు చేయాలని లేని పక్షంలో ఆదివాసీలతో ఉద్యమ బాట పట్టక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో తాటి మనోజ్,భీమయ్య,లక్ష్మయ్య తాటి రాజేష్, అనీల్,సురేష్,సమ్మక్క,సుక్కమ్మ తదితరులు కొమరం భీం ఆదివాసులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ భూతనాథ అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి పాల్గొని స్వాములకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జిఎంఆర్ తో అయ్యప్ప సేవాసమితి వ్యవస్థాపకులు గోపాలకృష్ణ గురుస్వామి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం స్వాములతో పాటుగా సహపంక్తిలో పాల్గొని అరిటాకులో భోజనం చేశారు. ఇక్కడ అన్నదానం ఏర్పాట్లను చూసి ఆనందం వ్యక్తం చేసారు. అన్నదానం ఏర్పాట్లు చూసి ఆకర్షితులైన ఎమ్మెల్యే బావమరిది గోపినాథ్ రెడ్డి రూ. 55,580/- విరాళం ఇవ్వడం జరిగింది. అనంతరం ఈ నెల 7వ తేదీ రోజు సుబ్రమణ్య షష్టిని పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న మహాపడి పూజ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి జిలా మంత్రి , జిల్లా లోని అందరూ శాసనసభ్యులకు స్వయంగా ఫోన్ చేసి తప్పక రావలసిందిగా ఆహ్వానిం చడం విశేషం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లెపాగు ప్రశాంత్ , పాపయ్యగారి చంద్రశేఖర్ రెడ్డి , పిజె బాబు , అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , ప్రధాన కార్యదర్శి పొగాకు అనీల్ , కోశాధికారి విశ్వనాథం గంగాధర్ అర్చకులు జోషి రవికాంత్ , జంగం నటరాజ్, గురు స్వాములు ఉమా మహేశ్వర రెడ్డి , కందే నరేష్ , రఘూవేంద్ర చారి , మోహన్ రెడ్డి , మద్దిగట్ల బాలకృష్ణ , సత్యం సాగర్ , వేముల సుధాకర్ రెడ్డి , బండారు రాజశేఖర్ , భాస్కర్ రెడ్డి , రవి రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , జేసిబి భాస్కర్ , నరేష్ , భీమ కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు




# ప్రభుత్వ పాఠశాలలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలు




**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 03 :**ప్రజా పాలన దినోత్సవం లో భాగంగా తానూర్ ఎస్ఐ రమేష్ మండలంలోని బోసి ,హైస్కూల్ ఝరి , తానూర్ కస్తూర్బా విద్యాలయం పలు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా పాలనపై మరియు ట్రాఫిక్ నిబంధనలపై సైబర్ క్రైమ్ నిబంధనలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి. ఫోన్ వాడే ప్రతి ఒక్కరు కూడా వాట్సాప్ ద్వారా కానీ, ఆన్లైన్లో ఫోన్లో కానీ ఎటువంటి కూడా లింకులను ఓపెన్ చేసి మన బ్యాంకులో ఉన్నటువంటి డబ్బును పోగొట్టుకోవద్దు, ఇలాంటి అవంచనియ ఏమైనా ఫోన్లను లిఫ్ట్ చేయొద్దు ప్రతి ఒక్కరు కూడా మన ఇంట్లో తల్లిదండ్రులకు గాని పెద్దలకు తెలియ పరచాలి, ట్రాఫిక్ నిబంధనలు . మనం ఎక్కడైనా గాని టూర్కు గాని ఏదో గ్రామానికి వెళ్లేటప్పుడు స్కూల్ కు వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నివ్వదలను పాటించాలి ఎందుకంటే అటు నుంచి వాహనం చూసి ఇటు నుంచి వాహనం వచ్చి వాహనాలను చూసి మనం రోడ్డు ద్వారా ఉన్నటువంటి జిబ్రా క్రాసింగ్ ద్వారానే మనం రోడ్డును దాటాలి. బస్సులో ఎక్కేటప్పుడు దిగేటప్పుడు జాగ్రత్త వహించాలి . బైక్ నడిపేటప్పుడు కానీ ఏదైనా వాహనం నడిపేటప్పుడు కానీ ఫోన్ మాట్లాడకూడదని మనం మన ఇంట్లో గాని పెద్దలకు చెప్పాలి. ప్రమాదం రాకముందే ప్రమాదం నుంచి దూరంగా ఉండాలి. 100 డైల్ . ఏదైనా గ్రామంలో గాని గ్రామంలో తెలియని వ్యక్తులు గాని మన గ్రామంలో తిరిగితే ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో గొడవలు జరిగిన గాని, మన ప్రాణానికి హాని ఉన్నప్పుడు 100 డయల్ కు చేయాలి లేదా దగ్గరలో ఉన్నటువంటి పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి మంచి అలవాట్లు చెడు అలవాట్లు . విద్యార్థినీ విద్యార్థులు అందరూ మంచి అలవాటులను సమకూర్చుకోవాలి మంచి స్నేహితులను దగ్గర తీసుకోవాలి చదువుకునే విధానంలో కూడా మంచి స్నేహితుని సమకూర్చుకోవాలి. చెడు ఆటలు అలవాట్లకు దూరంగా ఉండాలి మద్యపానానికి దూరంగా ఉండాలి అందరూ మంచి చదువులు చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించి మన తల్లిదండ్రులకు గ్రామంలో ఉన్న పెద్దలకు పేరు తేవాలని ఎస్ ఐ డి రమేష్ ప్రజా పాలన ఉత్సవంలో భాగంగా అయనా కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ హెడ్మాస్టర్ అలేఖ్య రెడ్డి మేడం ఉపాధ్యాయుల బృందం విద్యార్థినీ విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు

**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 03 :** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవి టెంపుల్ వారు ఏర్పాటు చేసినా 15 సీసీ కెమెరాలను బాలానగర్ సీఐ నరసింహ రాజుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కలనిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్‌కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్, పిసి రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మునిరాజు, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, హనుమంత్, గోపాల్ కృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత మహిళలకు,చిన్న పిల్లలకు భరోసా సెంటర్ ద్వారా సత్వర సేవలు అందించాలి






### భరోసా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**పట్టణ కేద్రంలోని భరోసా సెంటర్ ని సందర్శించి లైంగిక, భౌతిక దాడులకు గురైన బాధితులకు భరోసా సెంటర్ లో కల్పించే న్యాయ సలహాలు,సైకలాజికల్ కౌన్సెలింగ్, వైద్య పరంగా తీసుకుంటున్న చర్యలు,మహిళల వేధింపులపై నమోదు అవుతున్న కేసుల వివరాలు తదితర విషయాలు అడిగి తెలుసుకొని,భరోసా సెంటర్ అందిస్తున్న సేవలు, పరిసరాలను ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ శాఖ మహిళల రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని మహిళలకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ పోలీస్ శాఖ రక్షణ కల్పిస్తుందని అన్నారు. మహిళలను, చిన్నపిల్లలను వేధిస్తే చర్యలు తప్పవు అన్నారు.లైంగిక దాడులకు గురైన బాధితులకు సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత భరోసా కేంద్రం పై ఉందని,లైంగిక దాడులకు గురైన బాధితులకు భరోసా కల్పిండంతో పాటు వారికి పూర్తి సహయ సహకారాలను అందించాలని, జిల్లాలో ఎక్కడైనా పోక్సో మరియు అత్యాచారం కేసులు జరగగానే సంబంధిత బాధితులను నేరుగా భరోసా సెంటర్ కు సంబంధిత అధికారులు తీసుకొని రాగానే చట్ట ప్రకారం వారికి అందించవలసిన సూచనలు సలహాలు తక్షణమే అందించాలని భరోసా సిబ్బందికి సూచించారు.పోక్సో మరియు అత్యాచార కేసుల్లో బాధితులకు త్వరగా కాంపెన్సేషన్ ఇప్పించడానికి వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు.భరోసా సెంటర్ సేవల గురించి జిల్లాలో విద్యా ర్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించలని భరోసా సెంటర్ సిబ్బందికి సూచించారు.ఎస్పీ వెంట సీసీ రంజిత్ రెడ్డి, భరోసా సిబ్బంది ఉన్నారు.

# విద్యా నైపుణ్యాలను పెంచండి



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంచే విధంగా, వారిని అన్ని రంగాల్లో నిష్ణాతులు అయ్యేవిధంగా ఉపాధ్యాయులు బోధించాలన ఆదిలా బాద్ జిల్లా బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ అన్నారు. సోనాల మండల కేంద్రంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానం సందర్భంగా మాట్లాడుతూ.... విద్యార్థులు పరిసరాలను తమకు అనుకూలంగా మార్చుకొని పట్టుదలతో విద్య నేర్చుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు కలిగిన, అనుభవం కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 500 కోట్లు కేటాయించిందని, మెగా డీఎస్సీ నిర్వహించి ఖాళీలను భర్తీ చేసి ప్రభుత్వ విద్యాసంస్థలను కాపాడుతోందని తెలియజే శారు, ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు సెలవు దినాల్లో కూడా ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తున్నందుకు వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. సోనాల జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల లో శిథిలావస్థలో ఉన్న ప్రహరీ గోడ నిర్మాణానికి, ఇతర మౌలిక వసతులు కల్పనకు, నూతన మండలంలో అవసరమయ్యే జూనియర్ కళాశాల గురించి రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించి ఈ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, పట్టణ అధ్యక్షుడు చెట్లపల్లి అనిల్, సీనియర్ నాయకులు గాజుల పోతన, బోథ్ మాజీ ఎంపిటిసిలు కురుమే మహేందర్, చట్ల ఉమేష్, షేక్ నాజర్ అహ్మద్, విజయ భాస్కర్ రెడ్డి, కసిరి పోతున్న,అంకుష్, రాజేష్, పవన్, శ్రీధర్ ముండే, సత్యనారాయణ, భోజన్న, హరిసింగ్ లిటిపిసిసి సోషల్ మీడియా విభాగం ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్లి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ లో శ్రీకాంత్ చారి వర్ధంతి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**తెలంగాణ రాష్ట్రం కోసం అమరుడైన శ్రీకాంత్ కు ఖానాపూర్ పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు నివాళులు అర్పించారు. శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఖానాపూర్ పట్టణంలోని ప్రధాన రహదారిపై శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం శ్రీకాంత్ చారి అమరుడయ్యాడని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం ఖానాపూర్ పట్టణ నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## ఆరోగ్య ఉత్సవాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :** ప్రజాపాల న ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వర్చువల్ పద్ధతిలో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను మంత్రులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించగా స్థానికంగా జ్యోతి ప్రతిపాదన చేసి కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు

## బస్తీ దవాఖానాలలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**కూకట్పల్లి (మన వెలుగు) డిసెంబర్ 03 :** కుకట్పల్లి నియోజకవర్గంలో పేద ప్రజల ఆరోగ్యాలు బాగుండాలి అనే ఆకాంక్షతో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తే బస్తీ దవాఖానాలు సుస్థి పడేవిధంగా ఈ ప్రభుత్వం అధికారులు వ్యవహరిస్తు న్నారని మండిపడ్డారు. దవాఖానా లలో కనీసం బీపీ బిళ్ళలు ,షుగర్ బిళ్ళలు లేకుండా టెస్టులు చేయడానికి పరికరాలు లేకుండా దయనీయమైన పరిస్థితులలో బస్తీ దవాఖానాలలో ఉన్నాయన్నారు ప్రభుత్వమేమో సంవత్సర వేడుకలను జరుపుకుంటుందని ఏమి సాధించారని ప్రజలకు ఏమి చేశారని సంవత్సరంలోనే బస్తి దవాఖానాలు కి వచ్చేవారి సంఖ్య తగ్గడానికి కారణం ప్రభుత్వం నిర్లక్ష్యమేనని మండి పడ్డారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం వాళ్ల వైఖరిని మార్చుకొని ప్రజల కోసం పనిచేసే విధంగా ఉండాలని లేకపోతే టిఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున పోరాడుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్,మాజీ కార్పొరేటర్ బాబురావు, గౌసుద్దిన్ అంబటి శ్రీనివాస్,సత్యనారాయణ, ప్రభాకర్ గౌడ్, జిల్లా గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

### నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనుల తీరును పర్యవేక్షించిన కార్పొరేటర్



**శేరిలింగంపల్లి (మనవెలుగు) డిసెంబర్ 03 :**కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 20, 21వ నెంబర్ వీధులలో 32 లక్షలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల తీరును ఈ రోజు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పర్యవేక్షించుట జరిగింది. సరైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, త్వరిత గతిన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు.కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కాంట్రాక్టర్ చంద్రయ్య, స్థానిక సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, షేక్ ఇమామ్, సయ్యద్ అమీనుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, కొడిచర్ల రవి, ఖదీర్, సంతోష్, సంజీవ, నరేష్, నారాయణ, తదితరులు ఉన్నారు.

### రైతు ఉద్యమ కేసులను వెంటనే ఎత్తివేయాలి



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ ఉద్యమ కేసులు ఎత్తివేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా రైతు ఉద్యమ కేసులను ఎత్తివేయకుండా నాన్చుడు ధోరణి అవలంభిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా భే షరతుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యమ కేసులను అన్నిటినీ ఎత్తివేయాలని రైతు ఉద్యమ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి కోరడం జరిగింది. ఎకరాన సంవత్సరానికి 15 వేలు రూపాయలు పెట్టుబడి సాయంగా ఇస్తానని హామీ ఈ రబీ సీజన్ ప్రారంభం అయింది కాబట్టి వెంటనే విడుదల చేస్తే రైతులకు పెట్టుబడి సాయం ఉపయోగప డుతుందని రైతులు కోరుతున్నారు. మిగతా పూర్తి స్థాయి రుణమాఫీ చేసి రైతు పక్షపాతిగా పేరుతెచ్చుకోవాలని కోరారు. సన్న వడ్లకు ఇస్తున్న బోనస్ అన్ని గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో అమలుపరచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి,కటిపల్లి గంగారెడ్డి,చింతలపల్లి గంగారెడ్డి, ఐలేని సాగర రావు,నేరెళ్ళ భూమరెడ్డి,జనార్దన్ రెడ్డి,మల్లయ్య,రాంరెడ్డి,గోపాల్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,శ్యాం సుందర్,నోముల గోపాల్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

## పులుల దాడుల నుండి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం వేంటనే తగిన చర్యలు చేపట్టాలి

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**ఇటీవల అనేక ప్రాంతాలలో పులులు సంచరిస్తూ ప్రజల యొక్క ప్రాణాలను బలిగోంటున్నాయి. విటి విషయంలో ఫారెస్ట్ అధికారులు,జనాలు పత్తి చేనులకు పలన సమయంలో వెళ్ళవద్దని, పలన సమయంలో వెళ్ళాలని చెప్పుతున్నారే తప్ప వాటిని ఏ విధంగా కట్టడి చేయాలి, ఆదే విధంగా ప్రజల ప్రాణాలను ఏ విధంగా రక్షించాలనే దానిని సరిగ్గా క్లారిటీగా చెప్పడం లేదని, ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రజలు ఒక వేళ తమ పనులకు వేళ్ళకపోతే వారి జీవన ఆధారం, వారి బతుకుదేరువు ఆగోమచర్యంగా మారుతుంది కాబట్టి వారి పనులు వారు చేసుకునే విధంగా, పులులు వల మీద వేటడకుండా ఏమి చేయాలన్నా దాని మీద తగు చర్యలు ప్రభుత్వం, ఫారెస్ట్ అధికారులు, ఆలోచించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆదివాసి సేన ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రాయిసిడం జంగు పటేల్ డిమాండ్ చేశారు.పులులు ఒకటే పులి అని చెప్పుతున్నారే తప్ప కానీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక ప్రాంతాలలో ఆసిఫాబాద్ , సిర్పూర్, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవేల్లి, ఆదిలాబాద్ రూరల్, గూడిహత్నూర్ మండలల ఆటవి ప్రాంతం తక్కువ ఉన్న ప్రాంతంలో కుడా పులులు కనిపిస్తున్నాయని చాలా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు,కాబట్టి విటి విషయంలో ప్రభుత్వం వెంటనే ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలను కాపాడే విధంగా తగిన చర్యలు తీసుకునే విధంగా ఆలోచించాలని మేము డిమాండ్ చేస్తూన్నం లేని యెడల పులు ప్రాణాలు కంటే కుడా ప్రజల ప్రాణాలే ముఖ్యం కాబట్టి ప్రజల నుంచి వ్యతిరేకత, ఉద్యమాలు రాక ముందే ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం, ఈ కార్యక్రమంలో ఆదివాసి సేన జిల్లా ఉపాధ్యక్షులు టేకం భీంరావ్, ఆదివాసి సేన నాయకులు సలాం జాకు, పేందుర్ గోవింద్ రావ్, కుంరం విష్ణు తదితరులు పాల్గొన్నారు.ం

## ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు ప్రాధాన్యత



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వము పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు ఎన్నో కష్టన ష్టాలను ఉంచుకొని జీవనం గడుపుతున్న దివ్యాంగులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా బ్యాంకులు రుణా లు ఇవ్వాలని దీని కోసం ప్రభుత్వమే చొరవ చూపాలని ఆయన అన్నారు మీరు చూశారో లేదో నేను అసెంబ్లీలో తొలిసారిగా దివ్యాంగుల గురించి ప్రస్తావన తెచ్చానని ఆయన అన్నారు జిల్లా పాలనాధికారి సైతం మానవత దృక్పథంతో అనేక పనులు చేసి పెడతారని ఇలాంటి అధికారి రావడం మన అదృష్టమని ఆయన అన్నారు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని వాటిని పరిష్కరించని కృషి చేస్తానని ఆయన అన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రాణత్యాగాలతోనే తెలంగాణ ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**తెలంగాణ రాష్ట్ర సాధనకు ఎంతోమంది బడుగు బలహీన వర్గాలు తమ ప్రాణాలను త్యాగం చేయడం వల్లే నేడు తెలంగాణ రాష్ట్రం కల సహకారమైందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు తెలంగాణ ఉద్యమ కారుడు శ్రీకాంత్ చారి 15వ వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి వర్ధంతిని రాష్ట్రవ్యాప్తంగా జరుపుకునేలా ఆదేశాలిచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన అన్నారు ఆనాడు అంబేద్కర్ గారిని ఎన్నికల బరిలో నిలబెట్టి ఓడగొట్టినట్టే ఇక్కడ శ్రీకాంత్ చారి తల్లిని ఎన్నికల్లో పోటీ చేసేలా చేసి ఓడించారని ఆయన గుర్తు చేశారు బీసీలు సమైక్యంగా ఉంటేనే ఆశించిన గమ్యానికి చేరుకుంటామని ఆయన అన్నారు ఎన్నికల ముందు ఓట్ల కోసం పార్టీలు మేనిఫె స్టీలో అనేక పథకాలను పెడతారని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని కాగితాలకే పరిమితం చేస్తున్నారని ఆయన అన్నారు బీసీలను పట్టించుకోకపోవడం వల్లే గత ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పారని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం అదే వైఖరిని కొనసాగిస్తే మీరు అలాంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తుందని తాను కాంగ్రెస్ పార్టీని హెచ్చరించినట్లు ఆయన తెలిపారు కుల గణన తర్వాత సంఖ్యాపరంగా బీసీలకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు కార్యక్రమంలో నాయకులు చిక్కాల దత్తు. కలాల శ్రీనివాస్ నర్సింగ్ కిష్టయ్య స్వామి ప్రమోద్ ఆకుల ప్రవీణ్ ముకుందరావు అశోక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గంట నడిస్తే ఆరు గంటల ఆయుష్షు!

వ్యాయామం చేయడం అన్నది మెరుగైన జీవితానికి, దీర్ఘాయుష్షుకి దోహదం చేస్తుందన్నది చాలాకాలం నుంచీ తెలిసిన విషయమే. అయితే ఎంత వ్యాయామం చేస్తే ఎంత మేరకు ఉపయోగపడుతుంది అన్న విషయం మీద ఆస్ట్రేలియాలోని గ్రిఫిత్ యూనివర్సిటీలో ఓ పరిశోధన జరిగింది. దీని ప్రకారం ఒక వ్యక్తి క్రమబద్ధంగా వర్కవుట్లు చేయడం వల్ల, అవేమీ చేయని వారితో పోలిస్తే 11 సంవత్సరాలు ఎక్కువ ఆయుష్షని పొందవచ్చని తేలింది. అంతేకాదు, ఒక గంట నడక అన్నది ఆరు గంటల జీవితకాలాన్ని పెంచుతుందనీ అంచనా వేశారు ఇక్కడి పరిశోధకులు. యాక్సెలోమెట్రీ అనే ప్రత్యేక పద్ధతి ద్వారా ఈ విషయాలను లెక్కగట్టారు.40 ఏండ్లు దాటిన వారు కూడా రోజుకు మూడు గంటల నడకకు సమానమైన వ్యాయామం చేయడం ద్వారా దాదాపు 5 సంవత్సరాల జీవితాన్ని పెంచుకోవచ్చంటున్నారు. అంటే నడకతో పాటు, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ ఇతర వర్కవుట్లు, మెట్లు ఎక్కడం చివరికి డ్యాన్స్ చేయడం ఇలా శరీరాన్ని కదిల్చే ఏ పని అయినా దీని కిందకి తీసుకోవచ్చు. కదలకుండా కూర్చోవడం కాకుండా శరీరాన్ని ఏదో ఒక రీతిలో కదపడం అన్నది షుగర్, బీపీ, క్యాన్సర్, గుండెజబ్బుల్లాంటి అనేక రోగాలను నియంత్రణలో ఉంచేందుకు సాయపడుతుందని వీళ్లు తేల్చారు. అలాగే వ్యాయామం చేయని వారితో పోలిస్తే చేసే వారిలో త్వరగా చనిపోయే ప్రమాదం 73 శాతం తక్కువ ఉండట.

# జిల్లా కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం






**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**ప్రభుత్వం దివ్యాంగుల కు హక్కులను కల్పించడం తో పాటు సమాజంలో వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించ డం జరుగుతుందని ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా, శాసన సభ్యులు పాయల్ శంకర్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, శాసనసభ్యులు పాయల్ శంకర్, మహిళా కమీషన్ సభ్యురాలు ఈశ్వరీ బాయి , డీఎస్ఎల్ఏ కార్యదర్శి సౌజన్య జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, దివ్యాంగుల కొరకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని, దివ్యాంగుల కొరకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.దివ్యాంగులు తమ తమ ప్రతిభతో వివిధ రంగాల్లో ముందుకు వెళ్తున్నారని దివ్యాంగులు శరీర లోపమే గాని మానసికంగా, స్థిరమైన ఆరోగ్యం కలిగి ఉంటారన్నారు. అంతర్జాతీయ వికలాం గుల దినోత్సవం 2024 థీమ్ ఈ సంవత్సరం 2024, అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం థీమ్ " సమిష్టి స్థిరమైన భవిష్యత్తు కోసం వికలాంగుల నాయకత్వాన్ని విస్తరించడం అందరికీ మరింత సమగ్రమైన మరియు స్థిరమైన ప్రపంచాన్ని సృష్టించడంలో వైకల్యాలున్న వ్యక్తులు పోషించే కీలక పాత్రను గుర్తించడం.ఆదిలాబాద్ శాసన సభ్యులు పాయల శంకర్ మాట్లాడుతూ.... ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగుల కు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ పథకాల తో పాటు ప్రభుత్వము పేదలకు నిర్మించి ఇచ్చే ఇళ్ల కేటాయింపుల్లో దివ్యాంగుల కు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు స్వయం ఉపాధి పొందేందుకు వీలుగా బ్యాంకులు రుణాలు ఇవ్వాలని దీని కోసం ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.జిల్లా పాలనాధి కారి మన జిల్లాకు రావడం ఎంతో అదృష్టమని అన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.దివ్యాంగుల కు నిర్వహించిన ఆటల పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి శాలువాల తో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిడబ్లుఓ సబిత, దివ్యాంగుల కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలు ముట్టుకోమని, అందరికీ అవగాహన కల్పిస్తాం



## విద్యార్థులు కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 03 :**యాపల్ గూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా పాలనాధికారి రాజర్షి షా.జిల్లా పాలనాధికారి నేతృత్వం లో కొనసాగుతున్న వినూత్న కార్యక్రమం లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రం లోని యాపల్ గూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమం లో మంగళవారం న్యూట్రిషన్ డే సందర్భంగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సోమవారం వ్యక్తిగత పరిశుభ్రత దినం, మంగళవారం న్యూట్రిషన్ డే.. నిర్వహిస్తున్నామని అన్నారు. బుదవారం ఆరోగ్య మానసిక ట్రెస్ , గురువారం మాదకద్రవ్యాలు , శుక్రవారం సీజనల్ వ్యాధుల నివారణ , శనివారం చివరి ఆరవ రోజు వ్యక్తిగత వికాసం నిర్వహిస్తామని ఈ కార్య క్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని జిల్లా పాల నాధికారి రాజర్షి షా అన్నారు.ప్రతిరోజు ఉదయం పాఠశా లకు వచ్చిన తరువాత ప్రార్థన అనంతరం పది నిమిషాలు ఈ అంశాల పై అవగాహన కల్పించే ముఖ్య ఉద్దేశ్యం ఉదయం మైండ్ ఫ్రెష్ గా ఉంటుంది గనుక మైండ్ లో ఉండి పోతాయని అన్నారు.ఉదయం పాఠశాల ప్రార్థన సమయం అయిన తర్వాత పది నిమిషాలు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి ప్రాధాన్యత గా మనం చేసే వర్క్ పై శ్రద్ధ పెట్టాలన్నారు. పని చేసే సమయం లో ఏమైనా శ్రమ అనిపిస్తే కొంత సమయం విశ్రాంతి తీసుకోవాలన్నారు.న్యూట్రిషన్ డే గురించి టీచర్ చాలా మంచిగా వివరించడం జరిగిందని, ప్రోటీన్ విటమిన్ కార్బోహైడ్రేట్ ఫైబర్ వాటిని తినడం అలవర్చు కోవాలని, వాటర్ చాలా తక్కువగా తీసుకుంటే దాని వలన మన జీర్ణ వ్యవస్థ పై ప్రభావం చూపుతుందని,నీరు బాగా టాగాలన్నారు. పిల్లల బాగోగులు చూడడానికి ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందనీ, ప్రభుత్వం ఆదేశానుసారం ఒకరు హెడ్ గా ఇద్దరు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు దీనికి భాగస్వాములు గా ఉండి వీరు చేయవలసిన మానిటరింగ్ ప్రతిరోజు వంటగది శుభ్రత సరుకులను భద్రపరిచే ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచవలసిందిగా సరుకులు పాడవకుండా సరియైన జాగ్రత్తలు చేపట్టదడం వంటగది రోజువారి గా శుభ్రపరచి వంట పాత్రలు పిల్లల ప్లేట్స్ శుభ్రంగా ఉండేటట్లు చూడడం , వంట అయిన తర్వాత ముందుగా ఈ కమిటీ సభ్యులు తిన్న తర్వాత పిల్లలకు పెట్టడడం, ఇదంతా ఆరోగ్య పాఠశాల భాగం అని అన్నారు.అనంతరం మధ్య హ్నాం భోజనం, స్టోర్ రూం, సరుకులు, తదితర పరిశీలిం చారు.ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాద్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్టిఎస్ చార్జీలు, నష్టాల మినహాయింపుపై మోడి ప్రభుత్వ టోకరా




%అదాని విద్యుత్‌ను రాజస్థాన్ నుండి సెకి ద్వారా కొనుగోలు చేసే ఒప్పందాన్ని, ధరను సమర్థించుకునేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, డిస్కాంలు, ఎపిఈఆర్‌సి చేసిన వాదనలలో రాజస్థాన్ నుండి ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు జరిగే సరఫరాకు పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన అంతర్ రాష్ట్ర ప్రసార చార్జీలను (ఐఎస్‌టిఎస్) చెల్లించనవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చిందనేది ఒకటి. అదేవిధంగా, ఆ క్రమంలో వాటిల్లే ప్రసార నష్టాల నుండి కూడా మినహాయింపు ఇచ్చిందనేది మరో వాదన. అంటే, ప్రసార నష్టాలను తగ్గించకుండా రాష్ట్రానికి పూర్తిగా అదాని విద్యుత్ సరఫరా జరుగుతుందని దీని అర్థం. అందువల్ల అదాని విద్యుత్ కొనుగోలు లాభదాయకమని వాదించారు. కేంద్ర ప్రభుత్వం కొన్ని షరతులతో పేర్కొన్న గడువులో నెలకొల్పే సౌర, పవన, మరికొన్ని ప్రాజెక్టులకు ఇలాంటి మినహాయింపులను ఇస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. 25 ఏళ్ళ పాటు ఈ మినహాయింపు ఉంటుందని ఉత్తర్వులలో పేర్కొన్నారు. అయితే, ఆ ఉత్తర్వులలో ఈ ప్రసార చార్జీలు, నష్టాలకయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది స్పష్టం చేయలేదు. మోడి ప్రభుత్వం అలాంటి వ్యయాన్ని పిజిసిఐఎల్‌కు సర్దుబాటు చేయటం లేదు.పిజిసిఐఎల్‌కు చెల్లించాల్సిన చార్జీలను కేంద్ర విద్యుత్ నియంత్రణ కమిషన్ (సిఇఆర్‌సి) నిర్ణయిస్తుంది. ఆ యా రాష్ట్రాలలోని డిస్కాంలు ఇతర రాష్ట్రాలలోని విద్యుత్ ప్రాజెక్టుల నుండి కొనుగోలు చేసే విద్యుత్‌ను ప్రసారం చేసేందుకు అవసరమైన ప్రసార సామర్థ్యానికి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకుంటాయి. ఆ సామర్థ్యం మేరకే అవి సిఇఆర్‌సి నిర్ణయించిన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లిస్తాయి. అయితే, సిఇఆర్‌సి ఈ విధానాన్ని మార్చి, ఒక ప్రసార ప్రాజెక్టును నెలకొల్పిన ప్రాంతంలోని రాష్ట్రాల డిస్కాములు అవి పిజిసిఐఎల్‌తో కాంట్రాక్టు చేసుకున్న ప్రసార సామర్థ్యానికే గాకుండా, ఆ ప్రాంతంలోని ప్రసార ప్రాజెక్టు సామర్థ్యానికి అవసరమైన ఐఎస్‌టిఎస్ చార్జీలను చెల్లించాలని రెగ్యులేషన్ తెచ్చింది. గత సంవత్సరాలలో సంబంధిత డిస్కాం ఎక్స్చేంజిల ద్వారా, మార్కెట్‌లో కొనుగోలు చేసిన విద్యుత్‌ను కూడా పరిగణనలోకి తీసుకుని ఐఎస్‌టిఎస్ చార్జీలను నిర్ణయించే జనరల్ నెట్‌వర్క్ యాక్సెస్ (జిఎన్ఎ) రెగ్యులేషన్ జారీ చేసి, దాని ప్రకారం చార్జీలను నిర్ణయిస్తున్నది. అయితే, మోడి ప్రభుత్వం పైన పేర్కొన్న ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాల మినహాయింపులను ఎలా సర్దుబాటు చేయాలనే అంశాన్ని రెగ్యులేషన్‌లో, తన చార్జీల ఉత్తర్వులలో సిఇఆర్‌సి దాటవేసింది. వాటికయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలని ఎక్కడా పేర్కొనలేదు. సిఇఆర్‌సి అడ్డగోలు విధానాన్ని సవాలు చేస్తూ పలు రాష్ట్రాల డిస్కాంలు దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయపరమైన వివాదాలు నడుస్తున్నాయి.మోడి ప్రభుత్వం, సిఇఆర్‌సి ఇలాంటి మోసపూరిత వైఖరులతో వ్యవహరించటం వల్ల, ప్రకటించిన ఐఎస్‌టిఎస్ చార్జీల, ప్రసార నష్టాల మినహాయింపుల ప్రయోజనాలు వినియోగదారులకు దక్కకుండా పోతున్నాయి. ఆ మినహాయింపులకయ్యే వ్యయం కూడా సిఇఆర్‌సి కనీసపాటి నిజాయితీ లేకుండా అనుసరిస్తున్న అడ్డగోలు విధానంతో విద్యుత్ వినియోగదారులపై పడుతున్నది. అంటే, మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు మిధ్యగా మారాయి. ఇలాంటి మినహాయింపులను ఇస్తున్నట్లు ప్రకటించిన మోడి ప్రభుత్వం అవి అమలు జరగకుండా చేసి వినియోగదారులకు ప్రయోజనం కల్పించినట్లు ప్రచారం చేసుకుంటూ టోకరా వేస్తున్నది. అదాని ప్రాజెక్టుల, అలాంటి ఇతర ప్రాజెక్టుల సౌర విద్యుత్ చార్జీలు ఇలాంటి మినహాయింపులతో చవకగా ఉంటాయని మభ్యపెట్టడానికి మోడి ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరిస్తున్నది.అదాని సౌర విద్యుత్ ప్రసారానికి ఐఎస్‌టిఎస్ చార్జీలు, ప్రసార నష్టాలకు యూనిట్‌కు కనీసం రూ.2.20 అవుతుందని కన్సల్టెంట్లు, ఇంజనీర్ల అంచనా. దాని ఆధారంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత జులై తొమ్మిదిన రాష్ట్రంలో విద్యుత్ రంగ పరిస్థితిపై విడుదల చేసిన శ్వేత పత్రంలో సెకి ద్వారా కొనే సౌర విద్యుత్‌కు జిఎన్ఎ (ఐఎస్‌టిఎస్) చార్జీల నిమిత్తం ఏడాదికి రూ.3000-3500 కోట్ల మేరకు అదనపు భారం పడుతుందని అంచనా చూపారు. అంటే, 25 ఏళ్ళలో ఈ అదనపు భారం రూ.75,000-87,500 కోట్ల మేరకు ఉంటుంది. ఇదిగాక, అదాని సౌర విద్యుత్ కొనుగోలు వల్ల, అధిక రేటు, సెకి కమిషన్, థర్మల్ విద్యుత్ బ్యాకింగ్ డౌన్‌కు చెల్లించాల్సిన స్థిర చార్జీలు, మార్కెట్లో విద్యుత్ కొనుగోలుకు అయ్యే అదనపు వ్యయం, రాష్ట్ర సరిహద్దు నుండి రాష్ట్రమంతటా ఆ విద్యుత్ సరఫరాకు అదనంగా అయ్యే ప్రసార, పంపిణీ నష్టాలు, తదితరాలను కలుపుకుంటే, 25 ఏళ్ళలో అదనపు భారం ఇంకా చాలా అధికంగా ఉంటుంది. మోడి ప్రభుత్వం ప్రకటించిన మినహాయింపులు అమలు కావు గనకే చంద్రబాబు నాయుడు ఈ అదనపు భారాల అంచనాలను శ్వేత పత్రంలో చూపారు. అదాని సౌర విద్యుత్ కొనుగోలుకు ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని యూనిట్‌కు రూ.5కు పైగా భారం వినియోగదారులపై పడుతుంది.

గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రకటించిన పునరుత్పత్తి అయ్యే విద్యుత్ విధానంలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిదారులకు అనేక రాయితీలను, మినహాయింపులను, ప్రోత్సాహకాలను ప్రకటించారు. అయితే, వాటికయ్యే వ్యయాన్ని ఎవరు భరించాలనేది పేర్కొనకుండా దాటవేశారు.